క్లుప్తంగా

కలసి కట్టుగా పనిచేయండి

కమలాపురం : ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు కలసి కట్టుగా పనిచేయాలని అప్పుడే విజయం సాధించవచ్చని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి వార్డులో, గ్రామంలో అందరూ కలసి కట్టుగా తిరిగి అక్కడి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆ సమస్యలన్నీ తన దృష్టికి తీసుకువస్తే ఎన్నికల అనంతరం తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. నామ్‌కే వాస్తే కాకుండా ప్రతి రోజు మీ వార్డుల పరిధిలో మీరు తిరిగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలని, కష్టపడే కార్యకర్తలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం



నూతన వధూవరులతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

లింగాల : మండలంలోని తాతిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన కీ.శే.గవిరెడ్డి మల్లారెడ్డి, సరస్వతిల కుమారుడైన ఉదయ్‌కుమార్‌రెడ్డి వివాహ వేడుకల్లో ఆదివారం ఉదయం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు. వెలిదండ్ల గ్రామ సమీపంలోని దేవరకోనలో నిర్వహించిన ఈ వివాహ వేడుకల్లో ఆయన నూతన వధూవరులు ఉదయ్‌కుమార్‌రెడ్డి, మహేశ్వరిలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, వెలిదండ్ల సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, తాతిరెడ్డిపల్లె సర్పంచ్ మల్లికేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోట్లదుర్తిలో కేంద్ర బలగాలు కవాతు



పోట్లదుర్తిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్రబలగాలు

ఎర్రగుంట్ల : మండలంలోని పోట్లదుర్తి గ్రామంలో కేంద్ర బలగాలు ఆదివారం కవాతు నిర్వహించారని సీఐ ఈశ్వరయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు డీఎస్పీ యశ్వంత్ సూచనలతో అన్ని వీధులలో కవాతు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కలమల్ల ఎస్ఐ సంజీవరెడ్డి, ఎర్రగుంట్ల ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, చిరంజీవి, ఏఎస్ఐలు, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

పోలింగ్ రోజున పీఓలదే ప్రధాన భూమిక

జమ్మలమడుగు : పోలింగ్ రోజున ప్రధాన భూమిక పోలింగ్ అధికారులదే అని ఆర్డీఓ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం నియోజకవర్గంలోని పీఓ, ఏపీఓలకు స్థానిక బాలుర జూనియర్ కాలేజీలో ఆయన ఉపాధ్యాయులకు, అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శిక్షణ కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ రోజున ఈవీఎంల వినియోగం ఏవిధంగా చేయాలి, ఏమైన సమస్యలు ఉత్పన్నం అయితే వాటిని ఎలా అధిగమించాలో వివరించారు. అనంతరం పీఓ, ఏపీఓకు సాయంత్రం వరకు ఈవీఎంలపై తదితర అంశాలపై శిక్షణ తరగతులను నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీలోకి 15 కుటుంబాలు చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌లు

ఎర్రగుంట్ల : పోట్లదుర్తి గ్రామంలోని కొండాపురం మండలం చామలూరు గ్రామానికి చెందిన 15 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీ కిలోకి చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే పార్టీ కండవాలు వేసి ఆహ్వానించారు. పార్టీ చేరిన వారు నగురూరు ఓబులేసు, గొంది క్రిట్టయ్య, గొంది చిన్నన్న, చాకలి పెద్ద సుబ్బారాయుడు, దసరి గాండ్ల ఓబులేసు, సత్యనారాయణరెడ్డితో ఇతర కుటుంబాలు ఉన్నారు.

జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించాలి

కమలాపురం : చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని కమలాపురం సీఐ రామక్రిష్టారెడ్డి, ఎస్ఐ హృషికేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక ఫైర్ స్టేషన్‌లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు ఎస్ఎఫ్ఓ శివ శంకర్ రెడ్డితో కలసి అగ్ని ప్రమాదాల నివారణ కరపత్రాలను విడుదల చేశారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకనే సీఎంపై దాడి



పులివెందులలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న చైర్మన్ వరప్రసాద్, తదితరులు



వేల్పులలో సీఎంపై జరిగిన దాడికి నిరసన తెలుపుతున్న ఉషారాణి, మహిళలు

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో రోడ్డు షో నిర్వహిస్తుంటే రోడ్డు షోకు వచ్చిన ప్రజాదరణను చూసి ఓర్వలేక ఆయనపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి దుశ్యంత్‌రెడ్డి పులివెందులలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. దేవుని దయవల్ల ముఖ్యమంత్రి క్షేమంగా బయటపడ్డారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రతిపక్షపార్టీలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అలాగే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఉద్దేశపూర్వకంగా రాళ్లతో దాడిచేశారని ముఖ్యమంత్రి ప్రాణాలకు భద్రత లేదని, దాడి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని పులివెందుల 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హిమబిందులు ధ్వజమెత్తారు.

వేములలో..

వేముల : మండలంలోని వేల్పుల గ్రామంలో ఆదివారం మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, మహిళలు, గ్రామస్తులతో కలిసి సీఎం వైఎస్ జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు లింగాల ఉషారాణి నిరసన చేపట్టారు. ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ చేస్తున్న బస్సుయాత్రకు వేలాదిమంది జనాలు మద్దతు తెలపడం ఓర్చుకోలేక టీడీపీ, జనసేనకు సంబంధించి చెందిన వ్యక్తులు సీఎంపై దాడి చేయడం జరిగిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పదవి, అధికార వ్యామోహంతో ఓడిపోతారనే భయంతో జనసేన, బీజేపీ కూటమితో వైఎస్సార్‌సీపీని ఓడించాలనే భ్రమలో ఇలాంటి దాడులకు పాల్పడ్డారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, ఎంపీటీసీ బాబ్జాన్, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి పిరికిపంద చర్య అని వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. విజయవాడలో ఇంతవరకు ఏ నాయకునికి రాని ప్రజాదరణ చూసి ఇలాంటి చర్యలకు పాల్పడ్డారన్నారు. అంతకుముందుకు అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని పాములూరు గ్రామంలో ఎన్నికల ప్రచార భాగంలో దాడికి నిరసనగా ఆయనతో పాటు జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబులరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో రాష్ట్రపౌరసరఫరాల శాఖ డైరెక్టర్ షబ్బీర్‌వలి, షాదీఖానా చైర్మన్ షేక్షావలి, బలిజసంఘం అధ్యక్షుడు నంబూరు కుల్లాయప్ప, మార్కెట్‌యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : సీఎం వైఎస్ జగన్‌పై దాడిని ఖండిస్తూ వల్లూరులో ఆదివారం రాత్రి వైఎస్‌ఆర్‌సీపీ శ్రేణులు, అభిమానులు కొవ్వొత్తులతో భారీ ర్యాలీని నిర్వహించారు. వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి స్వచ్ఛందంగా తరలి వచ్చిన పార్టీ నేతలు, అభిమానులు తలలకు నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం వుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, పార్టీ నేతలు ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, గుర్రంపాటి సుబ్బారెడ్డి, నాగసుబ్బారెడ్డి, పుత్తా శ్రీనివాసులురెడ్డి, గోము సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్లదాడిని నిరసిస్తూ సంతకొవ్వూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీ ధరించి నిరసన తెలిపారు. ప్రతిపక్షాలు రాజకీయంగా ఎదుర్కోలేక జగన్‌మోహన్‌రెడ్డిని రాళ్లతో దాడిచేయడంతో అందుకు నిరసనగా తొండూరు మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షులు రవీంద్రారెడ్డి, మండల పరిశీలకులు బండిరామమునిరెడ్డిలతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

లింగాలలో..

లింగాల : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్లదాడికి నిరసనగా మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని దిగువపల్లె, ఎగువపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రిపై రాళ్లదాడి చేయడం పిరికిపంద చర్య అని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కర్నా రమేష్‌కుమార్‌రెడ్డి, నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, లింగాల, చిన్నకుడాల సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ గూండాలు రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ నాయకుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన గుండ్లకుంట గ్రామంలోని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సీఎం వైఎస్ జగన్‌పై రాళ్ల దాడిని ఖండించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : కిరాయి మూకను పంపి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్లతో దాడులు చేయిస్తున్నారని హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బడిగించల విజయలక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యకార్యదర్శి చంద్రమౌళిలు తెలిపారు.

చెన్నూరులో..

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్ల దాడులకు పాల్పడటం హేయకరమైన చర్య అని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్‌ఆర్, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు శ్రీరామమ్మూర్తి అన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్‌సీ పుల్లారెడ్డి తెలిపారు. ఆదివారం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు ఉండకూడదన్నారు.



తొండూరులో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లింగాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి

ముఖ్యమంత్రిపై దాడి హేయమైన చర్య

పులివెందుల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై దాడి హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రిపై దాడిని తెలుగుదేశం నాయకులు చేస్తున్న విషప్రచారం సిగ్గుచేటన్నారు. దేవుని దయవల్ల జగన్‌మోహన్‌రెడ్డి దాడి నుంచి క్షేమంగా బయటపడ్డారన్నారు. రాష్ట్ర ప్రజలు వారికి బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్

ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

పులివెందుల రూరల్ : అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా కడప రోడ్డులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. సామాజిక న్యాయం అంటేనే అందరికి అంబేడ్కర్ గుర్తుకు వస్తారన్నారు. మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లై డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, జిల్లాఎస్సీ ప్రధాన కార్యదర్శి డేనియల్‌బాబు, కోల ప్రసాద్, కౌన్సిలరు కోడిరమణ, మాజీ కౌన్సిలర్ భాస్కర్, జేసీఎస్ కన్వీనర్లు కిషోర్, చంద్రమౌళి పాల్గొన్నారు. అలాగే జేఎన్టీయూ కళాశాలలో ప్రిన్సిపాల్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు.

పులివెందుల టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను పులివెందులలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని ఆహారవిజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ ఎంఎస్ బేగ్, పరిపాలన అధికారి అజ్మతుల్లాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక తాడిపత్రి రహదారిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బడిగించల విజయలక్ష్మీలు పూల మాలవేసి నివాళులు అర్పించారు. అలాగే ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. సమసమాజ సమితి ఆధ్వర్యంలో బాలాజీ వెంకటస్వామి రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

కార్యక్రమాల్లో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిచ్చుకబాబు, తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని డీబీఎస్‌యూ నేతలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక ఎంపీపీ కార్యాలయంలో కడప మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జీఎన్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్‌లు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్ సిద్ధిగారి వెంకటసుబ్బయ్య(కళ్యాణ్) పార్కులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రామనపల్లెలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ సేవా సమితి అధ్యక్షుడు గురయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఎంపీటీసీ నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను మాజీ సర్పంచ్ దేవదానం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డిపాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో

ఎర్రగుంట్ల : ఆర్టీపీపీలోని ఫౌంటేన్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

వల్లూరులో..

వల్లూరు : రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం దేవిస్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సీ ఓబులేసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలి

వీరపునాయునిపల్లె : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు అధినేత సాయినాథ్ శర్మ అన్నారు. ఆదివారం మండలంలోని బుసిరెడ్డిపల్లె, పోచంరెడ్డిపల్లె, యరమలపల్లె గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రారెడ్డి, మండల పరిశీలకుడు జగన్మోహన్‌రెడ్డి, బుసిరెడ్డిపల్లె, సర్పంచులు అనూరాధ, సౌజన్యకుమార్‌రెడ్డి, స్థానిక నాయకులు రమణారెడ్డి, బాలగంగిరెడ్డి, రామానందరెడ్డి, గంగామోహన్‌రెడ్డి, శాంబశివారెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, గోపాల్, జనార్దన్‌రెడ్డి, శివారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చేతన్యకుమార్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రుషికేశవరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సుధీర్‌కుమార్‌రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని పోట్లదుర్తి గ్రామ పంచాయతీ పరిధిలో పోట్లదుర్తి, రామాంజనేయపురంలలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎంహర్షవర్ధన్‌రెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. చంద్రబాబు, జనసైన, బీజేపీ, నాయకులు చెప్పే అబద్ధపు హామీలను నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, పార్టీ నాయకులు పీ వెంకటశివారెడ్డి, ఓబుళరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి, మనోహర్‌నాయుడు, హరినాయుడు, పవన్‌నాయుడు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకునేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలతో కలసి మైత్రిలేఅవుట్, రంగనాథస్వామి కూరగాయల మార్కెట్, నారాయణ కళాశాల, మున్సిపల్ కార్యాలయం, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



వీఎన్‌పల్లె : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్లు కమలమ్మ గౌడ్, రామాంజనమ్మ, జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్‌బాబు, వాణిజ్యవిభాగం కార్యదర్శి సోఫాలవీరా, కౌన్సిలర్లు కోడిరమణ, రంగనాయకులు, రాము, సిద్దయ్య, నూరుభాష కార్పొరేషన్ చైర్మన్ రసూల్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : మండలంలోని మోట్నూంతలపల్లె, సుగాలితాండ, కనంపల్లె గ్రామాల్లో పులివెందుల మండల ఇన్‌చార్జి చవ్వా దుశ్యంత్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు కౌశిక్‌రెడ్డితో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిలను మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : జరుగబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డిలు కోరారు. ఆదివారం మండలంలోని ఎస్.చెర్లోపల్లె, పోతలపల్లె గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు రవీంద్రారెడ్డి, సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోట్లదుర్తిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌లు

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి తెలిపారు. ఆదివారం కొత్తగిరియంపల్లె గ్రామ పంచాయతీలోని కొత్తగిరియంపల్లె, పాతగిరియంపల్లె, గ్రామాలల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ మారుతిదేవి, ఎంపీటీసీ లక్ష్మిదేవి, ఉప సర్పంచ్ నాగసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బిరెడ్డి, నాగసుబ్బారెడ్డి, మహిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : కుట్రలు, కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్ ఎవరంటే అది చంద్రబాబేనని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి జగనన్నపై రాయితో దాడి చేసినందుకు నిరసనగా ఆయనతో పాటు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి మండలంలోని సురభి గ్రామం బాలతిమ్మయ్యగారిపల్లె వద్ద కొద్ది సేపు నిరన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచ్ శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షుడు సురేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి, నేతలు మధుసూదనరెడ్డి, డీలర్ తులసి, నాగరాజు, రాజ బాబు, ఎసుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పెద్దముడియంలో..

పెద్దముడియం : అభివృద్ధి సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని ఆయనను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని బోదుతిప్పలపాడు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గడప గడపకు వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా సుధీర్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి, పి.గిరిధర్‌రెడ్డి, కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, పొన్నపురెడ్డి శివారెడ్డి, ధీరజ్‌రెడ్డి, బాలవెంకటకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, గిరిధర్‌రెడ్డి, రామలింగేశ్వరరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చౌడయ్య, శ్రీనువాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : వైఎస్సార్ సీపీ పాలనలో మీ ప్రాంత అభివృద్ధికి మీ కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నకు ఓటేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి, అల్లుడు డాక్టర్ విజయ్‌భాస్కర్‌రెడ్డిలు ప్రజలను కోరారు. ఆదివారం కమలాపురం మండలంలోని ఎర్రగుడిపాడు, రాయునిపేట గ్రామాల్లో వారు సర్పంచ్ వెంకట లక్షుమ్మ, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి లతో కలసి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, సాదిక్, శ్రీనివాసరెడ్డి, నిఖిల్‌రెడ్డి, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : చంద్రబాబు కూటమి ఎన్ని కుట్రలు చేసినా త్వరలో జరుగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మరోసారి విజయం తథ్యమని మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ గాయత్రీలు అన్నారు. ఆదివారం మండలంలోని పాములూరు, అమ్మగారిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాములూరు, అమ్మగారిపల్లెలో పల్లా వెంకటసుబ్బారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, సుబ్బిరెడ్డిలతో పాటు 15 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి సతీష్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచులు బయమ్మ, లక్ష్మిపావని, ఉపసర్పంచులు మధు ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దనాగసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



తొండూరు : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : సీఎం జగనన్నతోనే సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు గండ్లూరి వీరశివారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రామగిరి లోమడ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శేఖర్, శివప్రసాద్‌రెడ్డి, పవన్ చంద్రారెడ్డి, రిషికేశవరెడ్డి, రాజబాబు, రామగిరి జనార్దన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, ప్రసాద్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, ప్రకాష్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెండ్లిమర్రి : కొత్తగిరియంపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి



చక్రాయపేట : జగనన్న చేసిన అభివృద్ధిని మహిళలకు వివరిస్తున్న వైఎస్ కొండారెడ్డి



వేంపల్లె : ప్రచారం నిర్వహిస్తున్న సతీష్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, తదితరులు



సింహాద్రిపురం : పథకాలను ప్రజలకు వివరిస్తున్న గండ్లూరి వీరశివారెడ్డి



పులివెందుల : ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరిస్తున్న దుశ్యంత్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి